కేశవ శతకము

133೦5

శ్రీరాములు

కేశవశతకము

Kesava Saithakam

దాట్ల సీతారామరాజుగారిచే రచియింపఁబడి

సి. హెచ్. రామమూర్తి అండ్ సన్సువారి

స్వకీయ ముద్రాక్షరశాల యందు ముద్రింపించి

ప్రచురింపఁబడియె.

మొదటికూర్పు 500 ప్రతులు

విజయనగరం

వెల రు 0-1-0

1911

PRINTED BY MUKKU ATCHUTARAMAYYA.

శ్రీ

కేశవశతకము

శా॥ శ్రీరమా వసుధాసతీసహిత రాజీవాక్ష భక్తప్రియా
శూరోదార వికారదూర మునిరాట్స్తోత్రాంతరంగాబ్జ వి
స్తారోదంచిత కీర్తిజాల బహుభూతత్రాణ సాక్షాత్సుధా
సారానూన కటాక్షవీక్షణ జగత్సంపూర్ణ శ్రీకేశవా॥

ఉ॥ ఎంతటివారికైన నినునెంచ నశక్యమటంచుఁ దెల్ప నే
నెంతటివాఁడఁ గొల్వఁగ నహీనపరాక్రమ చందమామకుఁ
నుంతయు నూలుపోగుగతి సొంపువహించు మదీయప్రార్థనం
బెంతయు సత్కృపామహిమ నేలఁగరాదె మహాత్మ కేశవా॥

శా॥ నీకంటెన్నుజనుండులేఁడు జగతి న్నిర్ధారణంబెయ్యెడన్
నాకంటెంగుజనుండులేఁడు వినుమా నాతండ్రి నీదాసుఁడన్
లోకస్తుత్య భవద్దయామహిమ నాలోపంబులంబాపవే
శ్రీకంఠప్రియ వాసుదేవ సకలోర్వీనాథ శ్రీకేశవా 8

శా॥ నీవాఁడ న్ననుఁజేరఁదీయవలదా నీకింతకార్పణ్యమా
నీవేదిక్కని నమ్మియుండఁగను నన్వీడంగ న్యాయంబొకో
సేవింతున్భవదంఘ్రి కంజముల నాచిత్తంబునందెప్పుడున్
రావే పార్థసఖా క్షపాకరముఖా రక్షింపవే కేశవా॥

శా॥ భావింపంగదె నన్ను నీమభటుఁగాఁ బంతంబ నామీఁద నే
గావింతుం బదివేల దండముల నీకారుణ్యముం జూపుమా
యీవే యిట్టులుపేక్షసేయ మఱి నాకెవ్వారు సంరక్షకుల్
దేవా భక్తజనావనా గుణనిధీ దివ్యాత్మ శ్రీకేశవా॥

శా॥ ఏరా నీకిటు జాలిపుట్టదటరా యేనెవ్వరిం జేరుదున్
రారా మేరుసమానధీర నినునేఁ బ్రార్థించి వేసారితిన్
నేరంబుల్వేయి నేలు సేసెనని యున్నీచున్వాదంబోకుమా
క్షీరాంభోనిధికన్నివాస కరుణంజేపట్టు శ్రీకేశవా॥

ఉ॥ చాలును నీకృపారసముఁ జక్కఁగఁ జూపితి వేమి హేతువో
దాలిమియూఁద వెన్నఁడును దప్పులువట్టుదు కోపగించెదా
మేలుగ నీపదంబులకు మిక్కిలి ఫాలతలంబు సోఁకఁగా
వ్రాలి భజింతు నాయెదను బాలనసేయవె నన్నుఁ గేశవా

మ॥ సవితానంత సహస్రసుందర విరాజద్దేహతేజోబిల్ల స
త్కవిరాజస్తుత సత్యవాఙ్మయము హృత్పంకేజ జోహారు వా
సవ భోగప్రతిబోధ సౌఖ్యనివహా సాష్టాంగ మవ్యక్త త
త్త్వ వివేకాంచిత మానిసంచయ యుతా దండంబు శ్రీకేశవా॥

[illegible]రవిహీనమైపరఁగు సంసరణాంబుధిలోన మున్గితిన్
గోరికనీకథామృతముఁ గ్రోలఁగ నేరక యమ్మచెల్ల యేఁ
దీరముఁ గాంచఁజాలకెద దీనతఁగైకొని యుంటినయ్య నా
నేరముఁగాచి తేల్చఁగను నీయదెభారముసుమ్ము కేశవా॥

శా॥ నీనామస్మరణంబొనర్చి శుభముల్నేఁ గాంచ నాశించుచో
నానాపోకలఁ బోవుచుండుఁ దిరమై నాఁడెంబుగా నుండఁబో
దేనాఁడున్మతి నామనోజ్ఞండమకటా యేరీతిరక్షించెదో
నేనూహింపఁగఁజాల నీదయయపో నిక్కంబుగాఁ గేశవా॥ 10

ఉ॥ సమ్మతి[illegible]దాబ్జముల సమ్మతి నీమహనీయ సత్కథల్
సమ్మతిసేసుప్రాపు నెఱసమ్మతనాథులఁబట్టుఁగొమ్మనం
చెమ్మెయిఁగాచి ప్రోచెదవొ యంతఁ గృపాపరిపూర్ణ యస్మదం
[illegible]మ్మటఁ జెందకుండఁగను వేడుకమీఱఁగ నన్నుఁ గేశవా॥ 11

[illegible] చాల విసుమ్ముఁబూసికొని చయ్యనఁ గనునియామ్ణ కొదలం
[illegible]న్నుఁజంపుటకుఁ దా మటుమ్మా[illegible] ప్రేమతోఁ

బాలిడుదంచు నీదరికివచ్చిన మంచిదటంచు క్షీరమున్
వలిచి పూతకిస్తనము వీటికిఁబంపితివంతఁ గేశవా॥ 12

మ॥ శకటాఖ్యుండను దానవుండు కుటిలస్వాంతంబునం డాయఁగా
నకలంకంబగు నీదుధైర్యమును నత్యంతంబు ముల్లోకులున్
బ్రకటించన్గతి మృత్యుసాదనముఁ బొందంజేసితారక్కసున్
సుకరంబొప్ప నిమేషమాత్రమున నోజున్గాత్ర శ్రీకేశవా॥ 13

మ॥ పరికింపంగను గాలిరూపమునఁ దృణావర్తుఁడను వేతాల్చినన్
సరవిందోద్భవుని మిన్నుముట్టఁగను నాశ్చర్యంబుగాఁ గొండతో
సరిసేయందగువాఁడవై పెరిఁగిన న్నామర్థ్యమున్వీడి యా
శరుఁడప్పట్టున ధాత్రిదెళ్ళ యనురుల్నాలించఁడే కేశవా॥ 14

మ॥ తలపన్ ఘోటకదానవుండు మదిలో దర్పించి నీముండటం
జెలఁగన్నోటను హస్తమంబొనిపి వైచిత్ర్యంబుగా సంపితౌ
యలగోపాలకులెల్లఁ జిత్తముల నిన్నల్లారు బెల్లంబుగాఁ
బలుమాఱున్నుతిసేయ భక్తవరదా పద్మాక్ష శ్రీకేశవా॥

మ॥ అరయన్నిన్నపభాసురుండు కడుఁగర్వాన్వితుఁడై తాఁకినన్
సరిగొంటూతట కాని పాణములనిం జర్పింపశక్యంబె క్రు
ష్ణా గీర్వాణులు పిచ్చలింప నదిరా యవ్యక్తదివ్యాత్మకా
దొరరాజ్యాది క నీకు లేఁడనుచు సంతుష్టాత్ములై కేశవా॥ 16

గీ॥ సనకమున జాష్ట గంసుఁడు సస్ంభ్రమమొప్పఁగఁ బిల్వఁబంపి న
న్నవాసు సుండి పెల్వకి తనంతశుభప్రదవానిచాకి ని
న్నవినయుద్ప్రీఁ గ్గొనిన సంతసుపాలికిఁ బంపినాఁడెవి
వపుర భవత్ప్రభావిభవ ముల్పొలిఁయుఁగఁ గలారె కేశవా॥

శా॥ చాణూరుండను మల్లుఁడెంతయును దోస్సామర్థ్యముంజూప న
క్షీణప్రస్తుతు నాత్మియుద్ధమునకుం జీరంగ శీఘ్రంబునం
బ్రాణంబు ల్గడతేర్చితక్కజముగా నామల్లరంగంబునన్
రాణింప న్భవదీయ కీర్తిలత విన్నాణంబుగాఁ గేశవా॥

చ॥ చెలువుగ నీదు నామమును జిహ్వలఁ దాధరియించి గర్వమై
యలరుచునున్న పౌండ్రకుని కంతకుఁజూపి భవన్మహత్వముం
దెలియఁగఁ జేసినావు మఱి తెల్లగ నీభువనత్రయంబులన్
నిలువఁగలండె నిన్నెదిరి నిక్కముగా నెవఁడైనఁ గేశవా॥ 19

చ॥ మనమునఁ బారిజాత కుసుమంబునకై యలసత్యకిచ్చనూ
నిన దివినుండి తెచ్చితివి నీవు బలారిఁ దృణీకరించి గ
క్కునఁజని వృక్షముం బెఱికి కన్గొననెచ్చోటు నీకసాధ్యమా
వనజదళాక్ష భక్తజనపక్ష దయార్ద్రకటాక్ష కేశవా॥ 20

శా॥ ఓ యవ్యాహతశౌర్య సాహసపరా యోభక్తసంరక్షకా
యోయాసేచనకస్వరూప కలితా యోనిర్వికారప్రభో
యోయవ్యాజ గుణప్రధాన భరితా యోసచ్చిదానంద యో
మాయాతీత భవాబ్ధిపోత కరుణన్మన్నింపవే కేశవా॥ 21

శా॥ ఓయంభోజ విశాలనేత్రయుగళా యోగోపికావల్లభా
యోయవ్యాకులచిత్త భక్తపరశా యోసత్యసంకల్పకా
యోయభ్యర్చిత సత్ప్రవర్తనయుతా యోశంఖచక్రాంకితా
మాయింపంగదె నాయఘంబులెదలో మన్నించి శ్రీకేశవా॥ 22

శా॥ ఓశూరాన్వయదీపకా సుగుణరత్నోత్సాహ సంధాయకా
యోచండాల మనోవ్యథా హతచణా యోదేవకీనందనా
యోశుంభద్ఘనవాణిబృంద వినుతా యోశౌర్య స్థైర్యాంచితా
యోశాసింపుమునన్ను సౌఖ్యపరుఁగా నత్యంతమున్ గేశవా॥ 23

శా॥ ఓదర్వీకగతల్ప మారజనకా యోకంసవిద్వేషకా
యోదామోదర పద్మనాభ వరదా యోకంధిగర్వాపహా
యోదీనావన సర్వసౌఖ్యనిలయా యోభవ్యచారిత్ర నీ
పాదాబ్జంబులె దిక్కునాకుఁ గరుణాపారీణ శ్రీకేశవా॥ 24

అంబుజనాభ నిన్నుమది నర్చనసేసిన సేయట్టివారిభా
గ్యతటంచుఁ బలుకంగ సురాధిపుఁడైన నోపునే

యింబుగఁ గంసుమాలకరి యెంతయు సంస్తుతిసేయఁగా నపా
రంబగుసౌఖ్యమీ ప్రసవి రంజిలఁ జేయఁగ లేదె కే॥ 25

చ॥ నెఱపుచునున్న వాఁడితఁడు నీచపుఁగార్యములంచు ప్రేకలం
దొఱుని తుఁగూర్చి వల్కుతఱిఁ దోరపుఁద్రాడునఁ గట్టిపేయఁగా
మఱిమఱి తల్లి సూచినను మాయురె పెంచితి కుక్షి నింతగా
నెఱుఁగఁదరంబె నీమహిమ నెట్టిమహాత్ములకైన నే॥ 26

ఉ॥ మన్నుఁదినంగ నేటికిఁ గుమారకయంచు యశోద నవ్వఁగా
మన్నుఁదినంగ వెఱ్ఱనుకొ మానుము నీమది సందియంబిగో
నన్నిటుగాంచుమంచు వదనంబున జూపితి విశ్వమంతయుం
బన్నుగ నీమహామహిమఁ బ్రస్తుతిసేయవశంబె కే॥ 27

మ॥ పరమీనాకృతిఁదాల్చి సోమకునకా వైవస్వతుంజూపి భా
సురవేదప్రచయంబు బ్రహ్మకిడవే శోధించి నీచర్యలం
దరమేయెన్నఁగ వాసవాదులకునైనన్నన్న నశ్రాంతమున్
గరుణాపూర్ణ కటాక్షవీక్షణమునం గాపాడు శ్రీ కే॥ 2

మ॥ అలగీర్వాణులుఁ బూర్వదేవతలు దామత్యంతరాగంబునన్
జలధింబుట్టిన యామృతంబునకుఁ సంతోషులై యుండఁగా
గలుషాంపారఁగ నిజకరోత్కములఁ దాస్వాస్యంబునందేల్చితో
చెలువొప్పం గమఠావతారమున లక్ష్మీనాథ శ్రీ కే॥ 29

మ॥ వసుధామండలిలోన దన్నెదురుకో వైరుండు లేఁడంచు నా
వసునేత్రుండు మదాంధుఁడై తిరుగఁగా వారాహరూపంబుచే
ననువొప్పంటివి దేవసంఘమునకత్యానంద ముప్పొంగనీ
యసమానంబగు శౌర్యమెన్నఁదరమా యబ్జాక్ష శ్రీ కే॥ 30

మ॥ చటులోహీన వరప్రభావమున నీసర్వప్రపంచంబునం
బటుదోర్గర్వవిభూతితో నెగడుచున్ బ్రహ్మాదు లెల్లప్పుడు
త్కటబాధాన్వితులై జేయ భయమున కశిపుం గాల్చోలునంహానుడా
సాహలంజేసిన నీప్రభావమును నేనర్చింతు శ్రీ కే॥ 31

చ॥ అలపురుహూతుసంపద లనంత బలాధికుఁడై నయట్టియా
బలివిభుఁ డాక్రమింపఁగను వామనరూపముఁ బూని వానినిం
జిలువల పేటి పాతమునఁ జేర్చియహీన విభూతిచే ముదం
బలరఁగ నింద్రుఁ బ్రోచితి వుదారదయారసచిత్త కే॥ 32

మ॥ వెయిచేతుల్గల కార్తవీర్యు నసురుల్వీఁకం బెడం బాపి యెం
తో యసాధారణ శక్తిఁ దాల్చి నృపులందున్నాడి నీవంతటన్
నయమార్గంబలరంగఁ గశ్యపునకున్ దానంబుగానియ్యవే
జయతో నీయిల భాగ్యవుం డవగుచున్ ధన్యాత్మ శ్రీకే॥ 33

మ॥ అవినంశంబు ప్రకాశమొందఁ గవుసల్యాదేవి గర్భంబునం
దవతంసంబుగ జన్మమొంది మఖియా యంభోజపత్రాక్షియా
యవనీపుత్రికఁ బెండ్లియాడి మునులత్యంతంబు నిన్వేఁడఁగా
బవరంబందునఁ బంక్తికంఠుశిరము ల్ఖండింపవే కే॥ 34

క॥ యదుకులమందు రాముఁడను నాఖ్యఁ జెలంగి హలాయుధుండవై
తుదిఁ గనఁ జేసినావు పటుదోర్బలశక్తిఁ బ్రలంబదైత్యునిన్
విదితముగాదు నీమహిమ వెన్నలకో దనరింతు నంతయున్
సదయతతో డఁ బ్రోవఁగదె సర్వవిధంబుల సన్నుతి గా॥ 35

మ॥ పురదైత్యుల్ప్రవరించు సత్యధికపాపోసంపుఁ గార్యంబు ల
స్వరమానీంద్రులు విన్నవింపఁ గరమున్వాత్సల్య సంపూర్ణతం
బరమాహ్లాదులఁ జేసితీవనుకులంబా శక్యమొందించి యా
వరమానీంద్రుల బుద్ధరూపమున శర్వస్తుత్య శ్రీకే॥ 36

మ॥ ఖలచిత్తుల్ కుటిలుల్ దురావిహితుల్ దుర్వాపవాదుల్ ధరం
గలుగన్వారలఁ జక్కడంచి మిగులంగా పాడవే ధర్మముం
దలపోయంగను కల్కిమూర్తివగుచు న్నాళీకపత్రేక్షణా
జలజాతాసనవంద్య సచ్చరిత భాస్వత్తేజ శ్రీకే॥ 37

శా॥ సంసారాంబుధి దాటనావశమె నీసాహాయ్యమున్ లేక యీ
క్రంసారాతి తపించుచుంటినిక నీకారుణ్యమన్నేకచే

హింసాహీనుని జేసి యేలఁగదె మానీంద్రోత్తమాంభోజ స
ద్ధంసా నిన్నెదలో భజింతుఁ బరమాహ్లాదంబునన్ గే॥ 38

శా॥ భావింపంగను వెన్నకన్న మృదువై భాసిల్లునీచిత్తమే
సేవింపన్ మతి యెన్నినాళ్ళకును గించిత్తైనఁ గారుణ్యపా
రావారా కరఁగంగఁ జూడనిదియే ప్రాశస్త్యమా నమ్మితి
న్నీ వేదిక్కని తోసిరాజనకుమీ నీవాఁడ శ్రీకే॥ 39

శా॥ ఎన్నాళ్ళిట్లు తపింపఁజేసెదకటా యేనాఁడు రక్షింతువో
కన్నారన్ననుఁజూచి యంచు మిగులం గన్పెట్టియున్నాఁడ నో
యన్నా యింక హుళిక్కిసేయకుము నా యాసల్ సదాప్రేమతో
నెన్నన్రాదొకొ నీదుభృత్యునిఁగ నన్నింపొప్ప శ్రీకే॥ 40

చ॥ మనమున మాటిమాటికిని మానుగ వేఁడిన లాభమేమియుం
గనఁబడదేమి హేతువొకొ కాలముపుచ్చెదు మాయసేసెదో
యనదులకూఁతకోలవని యార్యులు పల్కఁగ నిన్ను నమ్మితిం
గనఁగదె నన్ను సత్కృపను గన్నడసేయక వేగ కే॥ 41

మ॥ కలనన్ద్రొక్కనఁ జాలు శూరులిఁక లోకంబందు నెందేనియుం
దలపోయంగను గల్లయంచుఁ దనయొక్కగర్వముం బూనఁగా
నిలగం జేసితి వాయునందనునితో నీవా జరాసంధునిం
దలమే నీదుప్రభావముం దెలియ వేధస్స్తుత్య శ్రీకే॥ 42

మ॥ యమసూనుండలనాఁడు యాగమున నిర్వాహించి తాంబూలమిం
పమరన్ముందుగ నీకునర్పణము సేయంగాంచి నిందించినన్
జముఁగోలన్నిశుపాలుఁ బంపితివి నీచక్రప్రయోగంబునన్
పము లెవ్వారయ నీకు ముజ్జగముల న్సర్వేశ శ్రీకే॥ 43

చ॥ దుపదనృపాలు పుత్రియగు ద్రౌపది కట్టినయట్టి వస్త్రముం
గపటుఁడు మూఢచిత్తుఁడును గాపురుషుండగు దుస్ససేనుఁడుం
తొలగవహించి యంగడిని డుల్చ రమేశ ముకుందయంచు ని
శ్చలగతి నిను [redacted] సాధ్విని గావఁగలేద కే॥ 44

ఉ॥ కౌరవభూవరేంద్రు సముఖంబున కేఁగి పృథాతనూజులు
స్థిరలు సఖ్యులై మనుట మేలని మిక్కిలి నీవు సెప్పఁగా
నారయకాసుయోధనుఁ డనంతగుణున్నినుఁ బట్టనెంచినన్
దారుణవిశ్వరూపమును దాల్చిన నిన్ను నుతింతుఁ గే॥ 45

చ॥ ఇరుఁడపరాబ్ధిఁ గ్రుంకకయె యేనుజయద్రథుఁ జంపకున్న చో
ననలములోనఁ జొత్తునని యాగ్రహవృత్తిఁ గిరీటిపంతముం
గొని సమరంబొనర్ప నటుఁ గూలకయున్నను గృత్రిమంబునన్
దినకరుఁగప్పివేసి నరుఁ దేర్చవె సత్కృపతోడఁ గే॥ 46

చ॥ దురమున బంధుమిత్రులను దున్మితినంచు మనోవికారతం
గరము గృశించె ధర్మజుఁడు గారవమొప్ప హితోపదేశముల్
గఱపి యలంతఁ దీర్చమని కారుణికోత్తమ భీష్ముతో సుధా
భరిత ఘనోక్తులం బలిపి భద్రమొనర్చితి కాదె కే॥ 47

నిరుపమమయ్య నీమహిమ నేఁ గొనియాడఁగ నెంతవాఁడ సు
స్థిరమతి నెంచిచూడ సరసీరుహగర్భునకైన శక్యమే
తరుణినిఁ జేసితెంతయును దావకపాద రజంబుచేత నే
యరయఁగనద్భుతంబొలయ నట్లొకరాతిని నీవు కే॥ 18

మ॥ భవనందోహము నీఱుచేసి కరుణంబాలించు నన్నింక యా
దవ వంశోత్తమ యాకుచేలు నెలమిం దన్పంగలేదో హరిన్
మిపులన్వృత్తిని బాధనుండి విముఖున్వేచేయవే నన్నిటు
త్రైవడంజూచెద వింతపట్టుదల మేలే నీకు శ్రీకే॥ 49

శా॥ సేవింతున్భవదీయ పాదయుగ రాజీవంబులత్యంతము
న్నీవే కాకిఁక వేరెదిక్కు గలదే నిక్కంబుగా సమ్మతి
న్నావం జేయక సౌఖ్యమిచ్చియతిసంతుష్టాత్మునిం జేయవే
రావే జాలముసేయమేలె ననుఁజేర్వండీయవే కే॥ 50

శా॥ నానాదోషములన్ హరించ శుభముల్నానెంబుగాఁ గూర్చ స
న్నానంబెంతయుఁ బేర్చు సంతతము [illegible] న

జ్ఞానంబున్వివరించ నూటిగమదింజర్చించ సిద్ధాత్రిలో
నీనామస్మరణంబె మూలముగదా నిక్కంబుగాఁగేశవా। 51

మ॥ ధరనేనుండిన యంతకాలమును సత్యంబందునన్ రక్తి నీ
చరణాబ్జంబులయందు భక్తి యొకలన్నారంబయాసక్తి దు
శ్చరితంబందు విరక్తి ధర్మమున విస్తారంబయానక్తి మె
ప్పరునన్ దైన్యములేనిభుక్తియుడు సర్వవ్యాపకా కే॥ 52

మ॥ పరమోత్సాహ వికుంఠ గేహ విలసత్పద్మా సతీమోహ సుం
దరనీలాంబుద దేహ సంహరణ దైత్యవ్యూహ దివ్యప్రభా
మరదిక్పాలనుతాంఘ్రి వారిరుహ సమ్యగ్ధ్వాసితగ్రాహ దు
ర్భరపాపౌఘవిదాహ సంతతమునం బాలించు శ్రీకే॥ 53

మ॥ భవవిచ్ఛేద శుభప్రసాద విబుధవ్రాతాంచితామోద వా
సవ నీరేజభవార్చితాంబుజ లసత్సాధర్మ్య సత్పాదశౌ
ర్య విశేషాహతమానవాదనుగుణ వ్యాళాంతకాంభోద సన్
భవపీయూషామృత వాగ్విలాసములఁ దన్పవ్రాద శ్రీకే॥ 54

మ॥ స్తవనీయాకర సౌమ్యవేష కమలాసాధ్వీ సుఖాశ్లేష ఘో
రవిషాదప్రజశోష మంజులతర ప్రాశస్త్య సంభాష స
త్వవిధేయాంబుజప్రాష భవ్యగుణసంఘాత్యంత మంజూష జీ
వవిశేషస్తుత సన్నుత నినుసంభావింతు శ్రీకే॥ 55

శా॥ భావాతీత బుధాధికప్రకర శుంభత్ప్రార్థనోపేత రా
జీవారిప్రతిమాన సుందర ముఖాక్షీణప్రభాత్యంచితా
సేవాధ్యక్ష మనోభిరంజన చితా శీలవ్రతా యచ్యుతా
శ్రీవత్సాంకిత కల్మషాఘవ్రాత నన్ క్షేమించు శ్రీకే॥ 56

మ॥ అతిదూరీకృతఘోరపాప మునిరాట్స్వాంతాంబుజోద్దీప సం
తత విధ్వంసితభక్తతాప పురదైత్యప్రాణనిర్మూలనాం
చిత భాస్వద్వరరోప పండితజనశ్రేణీనుతాలాప చిం
తితకళ్యాణ గుణస్వరూప కరుణం దేల్పంగదే కే॥

చ॥ కలుషవిదూర పుణ్యజన గర్వవిదార నదీశగభీర ని
స్తుల కరుణానుసార పరితోషిత సర్వమునీశ్వరాంతరో
జ్జ్వలమహనీయ సౌధమణిజాల విహార మగాళి చంద్రికా
మలయజకీర్తిసార సుకుమార ధరాధర ధీర కే॥ 58

ఉ॥ భూరినిభాభపోత్ర సురపుంగవసంస్తుతపాత్ర శ్రీసతీ
చారుకళత్ర నాగ దితిజకులపత్ర బుధస్తవహర్ష వి
స్ఫారచరిత్ర మౌనివనచైత్ర దివాకరపుత్రమిత్ర యం
భోరుహపత్రనేత్ర యఘపుంజ లతాంచితదాత్ర కే॥ 59

చ॥ ఖలమదఖండనాయ వసుగర్భనుతాయ యుమేశసాయ ని
ర్మలజనపోషణాయ యసమానగభీరధరాయ హానిహృ
జ్జలరుహబంభరాయ యఘసంఘహరాయ గుణాకరాయ య
త్యలఘుతరప్రభాయుత మహామహనీయ వరాయ కే॥ 60

మ॥ నతసుత్రామ పదాజభీమ రిపుసంనాశప్రభోద్దామ యా
శ్రిత హృత్తాపవిరామ నిర్మలగుణశ్రీవల్లికారామ రా
జితశూరాన్వయ వార్ధిసోమ కువలాక్షీకామ సద్ధామ యా
తతసౌఖ్యప్రదనామ వార్షికపయోదశ్యామ శ్రీకే 61

చ॥ పరమకృపాలవాల గుణభాసురజాల సమస్తభూత సం
భరితసుశీల హాటకసమప్రభచేల మునీంద్రపస్తనోం
బురుహమిళిందలోల పరిపూర్ణసుధాకరజైత్రఫాల ని
ర్జరజనవైరియూథకుల సంహరణాంచితఖేల కే॥ 62

చ॥ పలుమఱు నక్రమెంతయును బాధలొనర్ప గజేంద్రుఁడాత్మలో
సలలితభక్తితోడ నినుసన్నుతిసేసిన నానిఁబ్రోవఁగా
వెలలితినీమషాల్తి వెనువెంటను వచ్చుటజూఁడ వార్తలం
దలరుభవత్కృపారస మనంతముగాదె తలంపఁ గే॥ 63

ఉ॥ చేతులుమోడ్చి యేనిపుడ చేసెదవిన్నపమాలకించు నిం
ద్రీతినిగొల్చువారలకుఁ బ్రాపెసలారెడి సౌఖ్యసంపదల్

ప్రాతెమహాత్మ నీదగు కృపావిభవాతిశయంబులెన్నఁగా
నేతును నె యించుకైన రజనీచరశిక్షణ దక్ష కే॥ 64

మ॥ తడవాయెంగదె నీకునాశ్రయుఁడుగా తథ్యంబుగా నమ్మితిన్
జడుఁడన్నన్నఁ గాంచకున్న వినుమో స్వామీ మఱెవ్వారయా
పుడమిం బ్రాపును బ్రోపునాకుఁ గలరీవుంగావె యూహింపఁ గ
న్నడసేయన్వలదిట్లు రమ్ము కరుణన్నన్నేలఁగాఁ గే॥ 65

చ॥ పిలిచినఁ బల్కవేమి నిను వేమఱు వేఁడిన వల్కవేమి నీ
విలసదపాంగమియ్యెడను వీలుగఁ జిల్కవదేమి యీగతిం
బలుమఱు నెంచెదీవు మఱిభావములోపలఁ బాడియౌనె నం
దలఁపుము నీదు బంటువలెఁ దప్పులనెన్నఁగఁ బోక కే॥ 66

శా॥ నీనామం బొకతూరి నోటనుడువన్నిత్యంబు సర్వార్థముల్
దానొందున్నరసీజసంభవ శివధ్యానంబులింకేటికిన్
దీనార్తిహరణప్రధాన మదిఁ జింతింపంగ వారిద్వరున్
నీనామాంతరమందు నుండిరికదా నిక్కంబుగాఁ గే॥ 67

మ॥ భవసంతాపము వాప నీవెగతిగా భావించి సేవించఁగాఁ
బొవయంజేయుచు నుందువేమొ కరుణం బోషింపకిట్లింతయు
న్నెనమున్ మోపి నిరాకరించి యకటా నీకింతకక్షంగొనం
దవునా శాత్రవ గర్వభంగ నిపుణా నన్నేలు శ్రీ కే॥ 68

మ॥ కరుణన్నాదు మొఱాలకించి యఘముల్ ఖండించి సర్వార్థము
ల్ధరణిన్నాకొడఁగూర్చి నీవుపిదపన్ దాక్షిణ్యచిత్తంబుతో
నరయన్మోక్షమొసంగి ప్రోతువనుచే నత్యంతమున్నమ్మితిం
బరమాత్మా మఱియేమిసేసెదవొ నీపాలింతంజుమా కే॥ 69

చ॥ సకలజగంబులుంగలుగ సంతసయమొందఁగఁ గర్తవీవయై
యొకపరి వెల్గుచుందు మఱియొక్కపుడీవుచు సాక్షివౌదుని
న్నొకమునగ్గట్టిఁడంచుఁ గననేర్తురె యెన్న భవాదులైననుం
బ్రకటిత భవ్యతేజ విభవప్రతిషిద్ధ బిడౌజ కే॥ 70

చ॥ పురమిని నిన్ను నొక్కపరి పొల్పుగ నెంచ జనాళికెల్ల సొం
పడరెడి సౌఖ్యమిచ్చి మఱియంతమునందు మహోత్సవాలలం
దొడికొని పోదు నీదరికి దోసాల మొప్పఁగ నంచు నమ్మినా
మొఱఁదఱుగొల్తునేఁడు నను నేగతినేలెదొ కృప కే॥ 71

చ॥ మదిని నుసంస్మరింప మును మంచితి పెందఱి నెన్నొయటంచు నే
మదిమదిలోన నుంటి విను మానను జూడవ పేర్మి నమ్మితిం
గద కరిరాజు నేఁడు కరిగాఁడొకొ నాక్షిఁక నెంచి చూడఁగన్
వెదకఁగ నేల వేలుగను వేయువిధంబుల నేను గే॥ 72

ఉ॥ ఆరయు నామసంబున నిరంతరనిష్ఠ జపించి నీమదిం
గాఱణికావశంప కరఁగంగను జేయఁగ నెంతవాఁడ ము
ష్కారియునున్నవాఁడఁ బలుకుంజెలి భర్తకు నైన శక్యమే
భారము నీదె కాదె పరిపాలన సేయఁగ నన్నుఁ గే॥ 73

శా॥ ప్రేమం గావుము దేవదేవ యను మ న్నేమాఱు నిన్వేఁడఁగా
స్వామీ నా యెడ నంతకంతకును నీపంతెంబె పెల్లింతువా
రామా మా చటకంబు మీఁదఁ దగునా బ్రహ్మాస్త్రమేయంగ నీ
వేమే సేసినఁ గాని యడ్డగలదే యొందైన శ్రీ కే॥ 74

శా॥ ఎన్నండైన నను నిన్ను వీడ మఱి నీవెన్నాళ్లు వీడించినన్
నన్నీ చందముగాను బూనఁదగునా నామీఁదఁ గా తాళమా
పన్నుంగా వనుభోగవనీదు బిరుదైవ రిల్లు నత్యంతమో
యున్నా దానికి పున్నముట్టదవు మేలా నేఁడు శ్రీ కే॥ 75

శా॥ వీడంజూచుట మేలె నమ్మితిని గుంభిత్రాణపారీణ న
న్నీడంజేయఁగ రాదె సర్వగతులన్నీవే సదా దిక్కుఁగన్
వీడంగా వది యుంతు నేఁడు విను మా ప్రేమించి ముఖ్యంబు నీ
వీడం జేర్పవె యంతమందుఁ బలుకుల్వేయేల శ్రీ కే॥ 76

ఉ॥ అంగదమాన్యవేయని సమస్త విధంబుల నిన్ను వేఁడ ని
ట్లంగదలోన ముంచెదకటా మఱియెవ్వరిఁ జేరువాఁడ న

న్నం దఁ దేల్చి యేలఁగ నయంబొకొ నాయెడఁ జూపఁగాను నీ
యంగదనొత వాఁడ వినుమా పులుమానిసిఁగాన కే॥ 77

మ॥ దెసనీవేయని నమ్మియుంటిగదరా ధీరాత్మకై మోడ్పునా
దెసఁజూపంగదె నీదయావిభవముల్ దీనుండఁజూ నేఁడు నా
దెసనీతో మొఱపెట్ట నోపుదునె యీతీరంచునే నెంతయు
న్దెసలోము న్గితిఁ జేర్పఁగాఁ దగదొకో తీరంబుసంగేశవా॥ 78

చ॥ అఱమఱఁబూన శ్రేష్ఠమగునా తగునా సుగుణానిరంతరం
బరయఁగ నన్నుఁగావ వలదా కలదా యిలఁదానతాళి నే
మఱిమఱి యేచుచుంట వినుమా ఘనమా యనుమాభయంబులే
దరసెదనంచు దేవ పగవాతగవా యిటుసేయఁగే॥ 79

మ॥ పలుమాఱుల్ మొఱపెట్ట నేవినివిత్రీ భద్రాద్రి త్కోపంబొకో
పలుకంబోలదొ యొక్కపల్కుఁగరుణంబాలింతు నంచున్నదా
చలముంబూనుటె యుక్తమంచుఁదలఁతే చాల్చాలు నాకోరిక
ల్ఫలితంబొందఁగఁ జేయుమయ్య విబుధవ్రాతార్చితా కే॥ 80

శా॥ స్వామీ నీమహిమంబులించుకయు సంభావింప శక్తుండనే
నేమహాత్ముఁడ లేమబంతియటపో నీరేజసంజాతుఁడా
పోసుండై నను నిన్నెఱుంగుటలపో చోద్యంబు నిర్వాతుక
ప్రేమఁజూపుటె ముఖ్యనైజమఁట తండ్రీనీకు శ్రీకే॥ 81

ఉ॥ ఎల్లవిధంబులన్గుణ నేలు మహామహిముండవంచు నా
యుల్లమునందునమ్మినిను నెప్పుఁగఁగొల్చుచునుండ నెప్పుడుం
గల్లతనంపుఁ జేష్టలను గాసిలఁజేయుచు నుండు వెంతయున్
సల్లపు నీకు మించ గతి నాకిఁక లేదని కాదె కే॥

చ॥ శ్రితులొనరించు దోసములు చిత్తమునం గణియింపకెప్పుడీ
వతులితసౌఖ్యసంపదల నాదటఁబ్రోచు ఘనుండవంచు స
న్నుతిఁదలపోసి యుంటి వినుమా యదివ్యర్థము సేయకుండుమం
చితగుణజాల మైదుపది చేసెద నేఁడిదె నీకుఁగే॥ 83

చ॥ వగపహియించియిట్లు పరిపాలన సేయక యూరకుంట యే
తగుపనిగాఁగనెంచితివి తామసమేటికిఁ జాలునింక సాం
పుగ నభయంబొసంగఁగదె పొచ్చెము నొచ్చెముగాకయుండ నేఁ
డగణిత సద్గుణాలయ దయారస హృన్మయ నాకుఁ గే॥ ౮౪

చ॥ పతితులఁబ్రోవఁగాఁ బ్రతినఁబట్టితివంచును నమ్మినాఁడ నీ
వితమున నీవు నాయెడల వేరమవూని కృపావిహీనతన్
సతతము బాధపెట్టుదని స్వప్నములోను నెఱుంగనేమిసే
సితినపరాధమిప్పుడది సెప్పవె వేఁడెదనిన్నుఁ గే॥ ౮౫

ఉ॥ కొడుకులు నేరముల్సలుప గోమునఁగావరె తల్లిదండ్రు ల
వ్వడువున నన్ను నాదరణ భావముతోడను బ్రోవరాదె నా
ముడుకులఁగాంచి వీడఁగను దొడ్డగొనంబ ఘనంబ నీవె యి
ట్లిడుములపాలుసేయ మఱియెవ్వరు దిక్కిఁక నాకుఁ గే॥ ౮౬

ఉ॥ పట్టినపట్టుమానవిఁకఁ బంతముపట్టితివెంత వేఁడినం
బట్టుమునీదు డెందమునఁ బట్టనినమ్మితినిన్ను నన్నుఁజే
పట్టుముపేక్షసేయఁగను బాడియొకో నినుబోఁటివానికిం
బట్టదనీదుపాదము లపారకృపావిభవాత్మ కే॥ ౮౭

చ॥ కనికరమీవు నన్నుఁ గలకాలము గావక యివ్విధంబునం
గనికరమందఁజేసెదవు కారణమేమిటొ యెప్పుడైన నన్
గనికరమొప్ప నీవిఁకను గావక తప్పదు దీనరక్షణం
బనునది నీకుఁగాక మఱియన్యునికేగతిఁజెల్లుఁ గే॥ ౮౮

చ॥ చిఱచిఱలాడనేల ననుఁజేరఁగఁదీయవె నీదులేఁకగా
సారగోరనట్టుకొట్టఁగను గూడునె జాలివహింపరాదె స
ద్వగరతోడ వేఁడ్డదను గక్కసమేటికి మాటిమాటికిన్
దరదరవిందనేత్ర భవదారుణతామసమిత్ర కే॥ ౮౯

చ॥ గుటగుటలాడలేదు మదిఁగోరి భజించుచునుంటి నీవిఁకన్
దటపటమాని యేలవలదా నను నిట్టునిరాకరించి నేఁ
ట్లింగదిలోన ముంచవిటలా మఱియెవ్వఁడు జెఱుఁగఁడ న

జటమటలేన మంచఁదగునయ్య వనీపకకల్పభూరుహా
కటకట యిందెకతుఁగొనఁ గారణమెయ్యదో తెల్ప కే। 90

చ। ముదముదయేలనన్నుఁ బరిపోషణసేయఁగ నింకనిట్టులీ
వదవదనొందఁజేయ ఘనమా యినుమంతయుఁ బ్రేమలేదొకో
గొదగొదమాని నిచ్చలును గూరిమినేలుము నాదుదోషముల్
సడసడసేసివేగ బుధసన్నుత సద్గుణ సాంద్ర కే। 91

చ। రవరవవీడి నన్నతము రక్షణసేయు మటంచు వేడఁగా
తవతవవెట్టుచుందు వకటా మఱినీదు హృదంతరంబునం
దవలఘనాదువాక్యములు ధర్మమ యిట్లొనరింపఁ గర్బకో
ద్భవ భవవందనీయ నినుఁ బ్రాపుగ నమ్మితినయ్య కే। 92

శా। న్యాయంబా యిదినీకుఁ బ్రోతువనుచే నత్యంతమున్నమ్మితిన్
బాయంద్రోచితివాదరింపక మహాత్మా పంచబంగాళముం
జేయంబోలునె నాదుకోర్కెలకటా చేపట్టినన్నెప్పుడున్
హాయిందేల్చవె రూఢిగానిను నెదన్ ధ్యానింతు శ్రీకే। 93

మ। దయరాదేలను కొంచియంబయిన నిన్ ధ్యానించ నక్షాంతము
న్నయనహారంగను నాదరింతువనుచు న్నాడెందమం దెంతయున్
భయశోకంబులు మానియుంటిఁ గదరా భావింప దీనాళికిన్
జయమొప్పన్సమకూర్పుస్వామివికదా సర్వజ్ఞ శ్రీకే। 94

చ। తగునుకమిచ్చి నిత్యమును దన్పదు వంచను జత్త్రమందు న
మ్మిగవహించి యుండఁగను మిక్కిలి నన్నిటులంతకంతకుం
బగతుఁడుఁబోలె బల్గతుల బాధల పాలొనరించె దెంచఁగాఁ
దగవుకో నిన్నునంటి ఘనధన్యునకియ్యది దెల్పు కే। 95

శా। కుంతాత్ముండను నన్నుఁగాపుమనుచుం గొల్వంగ నోగోపికా
మింతానీహృదియందు నాదునుడిఁ బేర్మిఁజొన్పి యెల్లప్పుడు
త్కంఠందీర్చవదేమొ కావెయిటులం గార్పణ్యముం బూనిసన్
గంతేకాలనుతా మఱెవ్వరినినేఁ గాంక్షింతు శ్రీకే। 96

శా॥ రారా సిద్ధసుపర్వ మానిజనతా రక్షైకదీక్షవ్రతా
రారా హాటకవర్ణసంయుత లసత్త్వచ్ఛాదనాత్యంచితా
రారా హైమవతీప్రియార్చితగుణ ప్రాశస్త్య విభ్రాజితా
రారా శాత్రవ చిత్తగర్వ హరణప్రఖ్యాత శ్రీకే। 97

చ॥ నగరినిసీమశిలమును జక్కఁగ రాచనసేయ నప్పుడుం
బొగడఁగ దె ట్టివారలకు నాదరమొప్పఁగఁ బ్రోతువంట యెం
తగుమతుఁడయ్యు నొక్కపరి ధ్యానముసేసిన నీప్రపంచశక్యమే
తగకొటికల్హారించిన సుధీసునకై నను నిన్నుఁ గే। 98

ఉ॥ దండముఁగట్టుకొందు నొకదండముఁ జొప్పున నన్ను నెప్పుడుం
దండముఁ గాంచ నీకు గుణదండమునందున గ్గినెవ్వగం
దండము రారు నిక్కముగ దండము నీకల పక్షిరాజు నే
దండము మాని వేఁడెదను తామరసాయత నేత్ర కే। 99

ఉ॥ మంగళ మబ్జజార్చన సమంచిత దివ్యగుణప్రభావిభా
మంగళ మార్తరక్ష యసమానకృపాపరిపూర్ణ వీక్షణా
మంగళ మింద్రనీలధర మంజులవాగ్రచనావిశేషకా
మంగళ మబ్జనేత్ర బుధమాన్యపవిత్ర చరిత్ర కే। 100

మ॥ పదియుం దొమ్మిది వందలేండ్లు మరియాపై రుద్రసంఖ్యాబ్దము
ల్పదయాత్మా కలపంగవచ్చు నలవర్షంబందు ఫిబ్రేవరిం
బదునేన్దినిఁ బూర్తిఁ జేసితి భవద్వాత్సల్య సంపూర్ణతం
బదిలంబొప్పఁగఁ బొత్తమెట్లు ననుసన్మానించెదో కే। 101

సీ॥ హృతపాపాత్ముఁడు పండితోత్తముఁడునై శ్రీసూర్యనారాయణ
క్షితిపాభిఖ్యనుగాంచి దాట్లకులమన్ క్షీరాబ్ధికిం జంద్రుఁడై
తత ముప్పొందినవానిపుత్రుఁడను సీతారామ రాజాఖ్యుఁడన్
శ్రితపక్షా రచియించితీ శతకముం జేకొమ్ము శ్రీకేశవా॥ 102

కేశవశతకము సంపూర్ణము

[illegible]పాటి రామమూర్తి అండ్ సన్స్

విజయనగరం

ఇక్కడ దొరకు గ్రంథములు.

పురుషులకు శుద్ధప్రతులు

గురుమంత్రము, కర్న్యాసము, మాతృకాన్యాసము, హంస, నారాయణ, కృష్ణ మంత్రములుగల ప్రతి	0-1 R

స్త్రీలకు శుద్ధప్రతులు

గురుమంత్రము, కృష్ణ హంసమంత్రములు, సంకల్ప విధానముగల ప్రతి	0-1-0

శుద్ధప్రతులు

ఋగ్వేద, యజుర్వేద, పురుషసూక్తం, శ్రీసూక్తం, మన్యుసూక్తం, భూసూక్తం	0-1-0
మంగళగిరి కృష్ణద్వైపాయన కవిచే రచియింపంబడినది	
శృంగార చాటూక్తి	0-2-0
కోలేటి సీతారామయ్యగారిచే రచియింపంబడిన గ్రంథములు	
సురాభాండేశ్వర కథ- కీర్తన- ఆనందభైరవి రాగం	0-1-0
కలికాల ప్రవర్తనాభివర్నన	0-0-6
ఆడిదము సన్యాసి కవిగారిచే రచియింపంబడిన గ్రంథములు	
[illegible]రిశతకము	0-1-0
రుద్రశతకము	0-1-0
దాట్ల సీతారామరాజుగారిచే రచియింపంబడినది	
[illegible]తిసుబోధిని	0 1-0
[illegible]హిస్నీపతి మూర్తకవిశర్మ గారిచె రచియింపంబడిన గ్రంథములు	
శర్మిష్ఠాపరిణయము, నాటకము- (అచ్చులోనున్నది.)	
పేరి కాశీనాథశాస్త్రిగారిచే రచియింపంబడినది (అచ్చులోనున్నది)	